12-04-2025
శనివారం
మల్కాజిగిరి

jayabherinews

JAYABHERIDAILY.COM
ప్రభాత
# జయభేరి
తెలుగు దినపత్రిక
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 202 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి

JB జయభేరి



- మా ప్రభుత్వ లక్ష్యం సమ్మిళిత అభివృద్ధి
- ప్రతిపక్షాలపై ప్రధాని మోడీ నిశిత విమర్శ
- వారణాసిలో రూ. 3880 కోట్లతో 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన

## కుటుంబ ప్రయోజనాలకే వారి ప్రాధాన్యం

**జయభేరి, వారణాసి, ఏప్రిల్ 11:**

ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం ప్రతిపక్షాలను తీవ్ర స్థాయిలో తూర్పారపడుతూ అధికారం కోసం వెంపర్లాడే వారి దృష్టి తమ సొంత కుటుంబాలను ప్రోత్సహించుకోవడంపైనే ఉంటుందని, కానీ తన ప్రభుత్వం సమ్మిళిత అభివృద్ధి ధ్యేయంతో కృషి చేస్తుంటుందని చెప్పారు. వారణాసిలో రూ. 3880 కోట్లు విలువ చేసే 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన అనంతరం సభికులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగిస్తూ, 'దేశ సేవలో మాకు మార్గం చూపే మంత్రం ఎల్లప్పుడూ 'సబ్ కా సాథ్, సబ్ కా వికాస్'. ఇదే స్ఫూర్తితో మేము ప్రతి పౌరుని పరిస్థితి మెరుగుదల కోసం ముందుకు సాగుతూనే ఉంటాం' అని ఉద్ఘాటించారు. ఇందుకు విరుద్ధంగా అధికార లాలస ఉన్నవారు రేయింబవళ్లు రాజకీయ క్రీడలు ఆడుతుంటారని, జాతీయ ప్రయోజనాల దృష్టితో కాకుండా కుటుంబ ఆధారిత మద్దతు, కుటుంబం కేంద్రంగా అభివృద్ధిపైనే దృష్టి కేంద్రీకరించి వారు సాగుతుంటారని ఆయన పేర్కొన్నారు. ప్రధాని మోడీ తన పార్లమెంటరీ నియోజకవర్గంలో సభలో మాట్లాడుతూ, 'అధికారం కైవసం కోసం రాత్రింబవళ్లు ఆటలు ఆడుతుండేవారి సూత్రం 'పరివార్ కా సాథ్, పరివార్ కా వికాస్ (కుటుంబ మద్దతు, కుటుంబ వికాసం)' అని ఆరోపించారు. భోజ్‌పురిలో ప్రజలకు శుభాకాంక్షలతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన

...మిగతాది 2 లో

## ఆర్ఆర్ఆర్ పనులు వేగవంతం చేయాలి



- భవిష్యత్ అవసరాలకు తగినట్లుగా డ్రైపోర్ట్
- ఎన్‌హెచ్‌ల భూ సేకరణపై ప్రత్యేక దృష్టి సారించాలి
- ఆర్ఆర్ఆర్, ఎన్‌హెచ్‌లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**జయభేరి, హైదరాబాద్:**

రానున్న వందేళ్ల అవసరాలకు అనుగుణంగా డ్రైపోర్ట్‌కు రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆర్ఆర్ఆర్ సమీపంలో సరైన ప్రాంతంలో డ్రైపోర్ట్ ఉండాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణం... ఆర్ఆర్ఆర్ పనుల పురోగతిపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఇటీవల రాష్ట్ర పునర్విభజన అంశాలపై ఢిల్లీలో జరిగిన తెలంగాణ, ఏపీ అధికారుల సమావేశంలో హైదరాబాద్‌విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణానికి అవసరమైన డీపీఆర్ తయారీకి సూత్రప్రాయ ఆమోదం తెలపాలని కేంద్ర హోం శాఖ కార్యదర్శి ఆదేశించిన నేపథ్యంలో ఆ పనులపై దృష్టిసారించాలని సీఎం సూచించారు. రీజినల్ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించిన భూసేకరణ పూర్తి చేయాలని, దక్షిణ భాగం డీపీఆర్ కన్సల్టెన్సీ నివేదికను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నగరాన్ని ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌తో అనుసంధానించేలా జాతీయ రహదారికి ప్రతిపాదనలు తయారు చేసి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థకు (ఎన్‌హెచ్‌ఏఐ) పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైదరాబాద్ నుంచి మంచిర్యాల వరకు కొత్త జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి

...మిగతాది 2 లో

## హెచ్‌సీయూ భూముల తాకట్టులో భారీ స్కాం



- కేటీఆర్ ఆరోపణ

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 11:**

కంచ గచ్చిబౌలిలోని నాలుగు వందల ఎకరాల భూముల్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అక్రమంగా ఐసీఐసీఐ బ్యాంకుకు తాకట్టు పెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఆయన ప్రెస్మీట్ పెట్టారు.ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేసారు. కంచ గచ్చిబౌలిలో ఉన్న నాలుగు వందల ఎకరాలు అటవీ భూమేనని సుప్రీంకోర్టు తీర్పు కూడా దాన్నే ధృవీకరించిందన్నారు. 400 ఎకరాలకు టీజీఐఐసీకి యజమాని కానే కాదని.. కానీ తమ తమది కాని భూమిని టీజీఐఐసీ తాకట్టు పెట్టిందన్నారు. అసలు భూములు లేకుండా రుణాలు తీసుకునే వారిని చూశాం కానీ.. ఇలా తనవి కాని భూముల్ని ప్రభుత్వం తాకట్టు పెట్టిందని మండిపడ్డారు. 400 ఎకరాల భూమి విలువ 5,239 కోట్లు అని స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ చెప్పిందని కేటీఆర్చెప్పారు. కానీ అదే భూమి విలువ 30 వేల కోట్లు అని రెవెన్యూ శాఖ చెప్పిందన్నారు. భయంకరమైన ఆర్థిక దోపిడీకి రేవంత్ రెడ్డి పాల్పడుతున్నారని ఆరోపించారు. తమది కాని భూమిని టీజీఐఐసీ ఎలా తాకట్టు పెట్టినాడ్తుందని ప్రశ్నించారు.ఆర్బీఐ నిబంధనలు పాటించకుండా బ్యాంక్ లోన్ ఇచ్చిందన్నారు.


...మిగతాది 2 లో



## హై ప్రొఫైల్ బ్రోతల్


**జయభేరి, న్యూయార్క్, ఏప్రిల్ 11:**

అమెరికాలోని కేంబ్రిడ్జిలో పోలీసులు హై ప్రొఫైల్ బ్రోతల్ ముఠాను పట్టుకున్నారు. ఈ ముఠా లగ్జరీ అపార్టుమెంట్లలో ఆసియాకు చెందిన మహిళల్ని ముఖ్యంగా సినీ తారల్ని, సెలబ్రిటీలు లాంటి వాళ్లతో వ్యభిచారం నిర్వహిస్తోంది. ఇక్కడ గంటకు అరు వందల డాలర్లకుపైగా చార్జ్ చేస్తున్నారు. అంటే గంటకు యాభై వేల పైనే వసూలు చేస్తున్నారు. హైక్లాస్ వ్యభిచార ముఠా కావడంతో క్లయింట్లు కూడా ఆ స్థాయిలోనే ఉన్నారు. డాక్టర్లు, లాయర్లు, వ్యాపారవేత్తలు ఈ బ్రోతల్ కంపెనీ సేవలు పొందేవారు. ఇటీవల బోస్టన్ పోలీసులు స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి ఈ ముఠాను అరెస్టు చేశారు.



...మిగతాది 2 లో

## కూటమి ప్రభుత్వానిది సుపరిపాలన



- ప్రజలకిచ్చిన మాట నిలబెట్టుకున్నామనే నమ్మతున్నా
- పూలే స్ఫూర్తితో సంక్షేమ పాలన సాగిస్తున్నాం
- సంక్షేమంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత
- సోషల్ మీడియాను దుర్వినియోగం చేస్తే సహించం
- చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- ఆగిరిపల్లి ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఘనంగా పూలే జయంతి వేడుకలు నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం

**జయభేరి, అమరావతి, ఏప్రిల్ 11 :**

రాష్ట్రంలో సుపరిపాలన అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమేనని, నాపైన ప్రజలు ఉంచిన నమ్మకాన్ని నిలబెడతానే విశ్వాసం ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ముఖ్యమంత్రి పదవి తనకు కొత్త కాదని, సమైక్యాంధ్రలో తాను చేసిన అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుందన్నారు. తనకు వేరే ఆశలు లేవని, మీ ప్రేమాభిమానాలు ఉంటే చాలని అన్నారు. మీ ఇంటికి

...మిగతాది 2 లో



## సామాజిక బాధ్యతతో సాగిన అక్షరం..

కడారి శ్రీనివాస్ కలం..

...మిగతాది 2 లో



## పేదలకు మూడు రంగుల కార్డులు

- ఆపై వర్గాలకు ఆకుపచ్చ కార్డులు
- త్వరలోనే కొత్త రేషన్ కార్డుల జారీ
- కేంద్రం ఇచ్చేది దొడ్డు బియ్యమే
- మేం సన్న బియ్యం ఇస్తున్నాం మంత్రి ఉత్తమ్

**జయభేరి, హైదరాబాద్ :**

దారిద్ర్య రేఖకు దిగువన ఉండే వర్గాల బీపీఎల్, కు మూడు రంగుల కార్డులు, ఎగువన ఉండేవారి ఏపీఎల్, కి ఆకుపచ్చ రంగు రేషన్ కార్డులు ఇస్తామని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. కార్డుల ముద్రణ కోసం టెండర్లు పిలిచామని, త్వరలోనే కొత్త కార్డులు ఇస్తామని తెలిపారు. రాష్ట్ర జనాభాలో 84 శాతం

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## వేగవంతం చేయాలి

ప్రతిపాదనలు తయారు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులపై సీఎం ఆరాతీశారు. పలు చోట్ల పంటలు ఉన్నాయని, పంట నష్టపరిహారం చెల్లించేందుకు ఎన్‌హెచ్ఏఐ అంగీకరించడం లేదని అధికారులు సీఎంకు వివరించారు. పంట కాలం దాదాపు పూర్తవుతున్నందున ఆ వెంటనే రైతులతో మాట్లాడి భూ సేకరణ పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. భూ సేకరణకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే ఆయా జిల్లాల కలెక్టర్లతో ప్రత్యేకంగా మాట్లాడాలని, సాంకేతిక, న్యాయ సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి సూచించారు. ఔటర్ రింగు రోడ్డు నుంచి రీజినల్ రింగు రోడ్డు వరకు రేడియల్ రోడ్లు.. ఆర్ఆర్ఆర్ నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు ఉన్న రహదారుల విస్తరణపైనా ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం అన్నారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్, ప్రత్యేక కార్యదర్శి హరిచందన, ముఖ్య ఇంజినీర్లు తిరుమల, జయభారతి తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ ప్రయోజనాలకే వారి ప్రాధాన్యం

మోడీ దళిత సంస్కర్త మహాత్మా జ్యోతిబా ఫులే జయంతి సందర్భంగా ఆయన నివాళి అర్పించారు. సాంఘిక సమానత్వానికి, మహిళా సాధికారతకు ఆయన చేసిన కృషిని మోడీ గుర్తు చేశారు. సర్వతోముఖాభివృద్ధిపై తన ప్రభుత్వం దృష్టి కేంద్రీకరించిందని ప్రధాని పునరుద్ఘాటిస్తూ, 'కొత్త శక్తితో వారి సిద్ధాంతాలను మేము ముందుకు తీసుకువెళుతున్నాం' అని ఆయన చెప్పారు. తన నియోజకవర్గంలో కనిపించిన అభివృద్ధి గురించి మోడీ వివరిస్తూ, లోగడ పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాల లోటు ఉండేదని, కాని ఇప్పుడు కాశీ ఆరోగ్య రాజధానిగా మారుతోందని చెప్పారు. 'దాదాపు 10, 11 సంవత్సరాల క్రితం ఈ ప్రాంతంలో వైద్య చికిత్స పొందడంలో సమస్యలు ఉంటుండేవి. ఇప్పుడు మన కాశీ ఆరోగ్య రాజధానిగా కూడా రూపుదిద్దుకుంటోంది. ఢిల్లీ, ముంబయికి చెందిన పెద్ద ఆసుపత్రులు ఇప్పుడు ఈ ప్రాంతంలోని ప్రజలకు అందుబాటులోకి రావడమే కాకుండా రోగుల పట్ల మర్యాద కూడా పాటిస్తున్నాయి' అని మోడీ వారణాసిలో పలు ప్రముఖ ఆసుపత్రుల శాఖల ఏర్పాటు గురించి ప్రస్తావిస్తూ చెప్పారు. గత దశాబ్దంలో నగర పరివర్తన ప్రస్థానాన్ని మోడీ ప్రధానంగా ప్రస్తావిస్తూ, 'గడచిన పది సంవత్సరాల్లో బెనారస్ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కింది. కాశీ సదా తన వారసత్వాన్ని పరిరక్షించుకుని, సముజ్వల భవిష్యత్తు దిశగా అడుగులు వేస్తోంది. ఇప్పుడు కాశీ కేవలం ప్రాచీనమైనది కాదు, కానీ నా కాశీ ప్రగతిశీలకమైనది' అని పేర్కొన్నారు. ఈ ప్రాంతం అభివృద్ధి కృషి గురించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, 'ఈరోజు కాశీ పూర్వాంచల్ వికాస రథాన్ని నడుపుతోంది' అని చెప్పారు. 'ఇప్పుడు భారత్ అభివృద్ధి, వారసత్వ సంపద కలగలిపి ముందుకు సాగుతోంది, మన కాశీఇందుకు అత్యుత్తమ నమూనా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ ఆత్మ ఈ విభిన్నతలోనే వసిస్తుంటుంది, కాశీ దీని అత్యంత రమణీయ దృశ్యం' అని ఆయన అన్నారు. జాతీయ సమైక్యతను పటిష్ఠం చేయడానికి దోహదం చేసే కాశీ తమిళ్ సంగమం వంటి పథకాల గురించి కూడా ఆయన మాట్లాడారు. ఆర్థిక రంగంలో ఉత్తర ప్రదేశ్ పరివర్తనను ప్రధాని మోడీ ప్రధానంగా ప్రస్తావించారు. 'ఉత్తర ప్రదేశ్ ఇక ఎంత మాత్రం అవకాశాల ప్రదేశం కాదు. అది ఇప్పుడు సత్తా ఉన్న, దృఢ సంకల్పం ఉన్న భూమి కూడా' అని ఆయన పేర్కొన్నారు. 'భారత్ తయారీ' ఉత్పత్తులు ప్రపంచ గుర్తింపు ఎలా పొందుతున్నాయో ఆయన వివరించారు. 'ఇప్పుడు యుపి సమస్త దేశానికి జియో ట్యాగింగ్‌లో నంబర్ వన్. అంటే మన సంస్కృతి, మన విషయాలు, మన నైపుణ్యాలు శీఘ్రంగా అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్నాయని అర్థం' అని ఆయన తెలిపారు. వారణాసి, పరిసర జిల్లాలకు చెందిన డజన్ల కొద్దీ ఉత్పత్తులు జిఐ ట్యాగ్‌లు పొందాయని, వాటిలో నగరానికి చెందిన ప్రసిద్ధ తబలా, షెహనానయి, కుడ్య చిత్రాలు, ఎర్ర పేడా, బర్ఫీ వంటివి కూడా ఉన్నాయని మోడీ తెలియజేశారు. 2036 ఒలింపిక్స్‌ను భారత్‌లోనే నిర్వహించేలా చూసేందుకు తన ప్రభుత్వం పాటుపడుతోందని కూడా మోడీ తెలిపారు. భవిష్యత్తులోకి పురోగమిస్తూనే కాశీ పురాతన ఆత్మను పరిరక్షించాలన్న పిలుపుతో తన ప్రసంగాన్ని మోడీ ముగించారు. మోడీ శంకుస్థాపన చేసిన పథకాల్లో గ్రామీణాభివృద్ధి లక్ష్యంగా చేసుకున్నవీ ఉన్నాయి. వాటిలో 130 మంచినీటి ప్రాజెక్టులు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పింద్రాలో ఒక పాలిటెక్నిక్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని వారణాసి డివిజనల్ కమిషనర్ కౌశల్ రాజ్ శర్మ తెలియజేశారు. ప్రధాని రామ్‌నగర్‌లో పోలీస్ బ్యారక్స్, పోలీస్ లైన్స్‌లో ఒక ట్రాన్సిట్ హాస్టల్‌కు, నాలుగు గ్రామీణ రోడ్లకు కూడా ప్రారంభోత్సవం చేశారు. ఉత్తర ప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ కార్యక్రమానికి హాజరైనవారిలో ఉన్నారు.

## హెచ్‌సీయూ భూముల తాకట్టులో భారీ స్కాం

లిటికేషన్ భూమికి ఐసీఐసీఐ బ్యాంకు ఎలా లోన్ ఇచ్చిందని ప్రశ్నించారు. ఫీల్డ్ విజిట్ చేయకుండానే బ్రోకరేజీ సంస్థ ఆధారంగా బ్యాంక్ ప్రభుత్వానికి రుణం ఇచ్చిందని కేటీఆర్ ఆరోపించారు. బీజేపీ ఎంపీ సారథ్యంలోనే బ్రోకరేట్ కంపెనీ తీసుకొచ్చారు. ఆ ఎంపీకి రేవంత్ అనుచిత లబ్ధి చేకూరుస్తున్నారని ఆరోపించారు. త్వరలోనే ఆ బీజేపీ ఎంపీ ఎవరో చెబుతానన్నారు. ఈ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థలకు లేఖ రాస్తున్నామని కేంద్రం, ఆర్బీఐ, సీబీఐ, సెబీ, ఎస్ఎఫ్ఐవో దర్యాప్తు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. అప్పు సృష్టించి ఇప్పించినందుకు బ్రోకరేజ్ సంస్థగా 'ట్రస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వయిజర్స్ ప్రైవేటు లిమిటెడ్' వ్యవహరించిందని కేటీఆర్ తెలిపారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం 170 కోట్లు చెల్లించిందన్నారు. ప్రధానమంత్రి, కేంద్ర ఆర్థికమంత్రికి తెలియకుండా ఈ వ్యవహారం జరిగిందని.. కేంద్రానికి చిత్తశుద్ధి ఉంటే వెంటేనే సీవీసీ, సీబీఐ విచారణ జరపాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ కుంభకోణానికి కర్త, కర్మ, క్రియ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డేనని.. ఒక బీజేపీ ఎంపీ సహకారంతో ఈ స్కామ్‌కు చేస్తున్నారని ఆరోపించారు. కేంద్రం స్పందించకుంటే కాంగ్రెస్, బీజేపీ మధ్య ఒప్పందం ఉన్నట్లే అని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాత్రం కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాలను ఐటీ, ఇతర ప్రాజెక్టుల ఏర్పాటు కోసం రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పన సంస్థ కి కేటాయించింది. ఆ భూములను టీజీఐఐసీ ద్వారా తాకట్టు పెట్టించి, 2024 డిసెంబర్‌లో రేవంత్ సర్కారు 10,000 కోట్ల అప్పు తెచ్చిందని చెబుతోంది.

## హై ప్రొఫైల్ బ్రోతల్

అక్కడ దొరికిన సాక్ష్యాల ఆధారంగా గ్రేడియంట్ కంపెనీ సీఈవో అనురాగ్ బాజ్‌పాయ్ కూడా ఈ జాబితాలో ఉండటంతో న్యూస్ ఒక్క సారిగా వైరల్ అయింది. అనురాగ్ బాజ్‌పాయ్ మసాచుసెట్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో మెకానికల్ ఇంజినీరింగ్ మాస్టర్స్ చేశారు. పీహెచ్‌డీ కూడా చేశాడు. క్లీన్ వాటర్ టెక్నాలజీ స్టార్టప్ గా గ్రేడియంట్ ను ప్రారంభించారు. ఈ సంస్థ ఇప్పుడు 25 దేశాల్లో విస్తరించింది. బిలియన్ డాలర్లకు పైగా విలువైన గ్లోబల్ కంపెనీగా ఎదిగింది. సెమీ కండక్టర్స్, ఫార్మాస్యూటికల్స్, మైనింగ్, ఫుడ్ అండ్ బెవరేజ్ వంటి వంటి రంగాల్లో నీటి సమస్యలకు పరిష్కారం అందిస్తోంది. ఇంత పెద్ద కంపెనీ సీఈవో వ్యభిచార సేవలు పొందినట్లుగా తేలడంతో అమెరికాలోనూ హాట్ టాపిక్ అయింది. ఈ హై ప్రొఫైల్ బోస్టన్ బ్రోతల్ స్కాం నెట్ వర్క్ చిన్నది కాదు. సీఈవోలు, లాయర్లు, డాక్టర్లు వంటి వారికి మాత్రమే యాక్సెస్ ఉండే బ్రోతల్. అలాంటి వారికి ఇష్టమైన యువతుల్ని సరఫరా చేయడం అంటే చిన్న విషయం కాదు. వారు ఎక్కువగా సెలబ్రిటీలను మాత్రమే ఇష్టపడతారు. ఆసియా మహిళల్ని అక్రమంగా తీసుకు వచ్చి అమెరికాలో ఇలాంటి పనులు చేయిస్తున్నారని పోలీసులు గుర్తించారు. అందులో ఇండియాకు చెందిన సినీ నటులు కూడా ఉన్నారని తెలుస్తోంది. నటీమణులపై ఉండే క్రేజ్ కారణంగానే గంటకు రూ.50వేలకుపైగా చెల్లించేందుకు వీరు సిద్ధపడ్డాలంటే ఖచ్చితంగా ఆ మహిళలు కూడా ఆ స్థాయికి తగ్గవారే ఉంటారని భావిస్తున్నారు.

# సామాజిక బాధ్యతతో సాగిన అక్షరం..

## కడారి శ్రీనివాస్ కలం..

- ఉత్తమ ఎడిటోరియల్ జర్నలిస్టుగా ఉగాది పురస్కారం..
- భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు ప్రధానం..
- విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నేడు అవార్డు ప్రధానోత్సవం

✍ జయభేరి, హైదరాబాద్ :
(ఎడిటర్ ఇన్ చీఫ్)

జర్నలిస్టుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ జర్నలిస్టుల సంక్షేమ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) ప్రతి సంవత్సరం ప్రఖ్యాతిగాంచిన వారందరికీ ఉగాది పురస్కారాలను అందజేస్తుంది. ఈ సందర్భంగా జర్నలిజంలో అత్యంత అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జర్నలిస్టులకు ఈ అవార్డులను ప్రధానం చేస్తుంది. 2024 25 సంవత్సరానికి గాను అవార్డుల జాబితాలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు మేడవరపు రంగనాయకులు తాజాగా ప్రకటించారు. ఈ సంవత్సరానికి గాను అర్హులైన పలువురు జర్నలిస్టుల పేర్లు ప్రకటించిన వారిలో తెలంగాణకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ కవి రచయిత గాయకులు కడారి శ్రీనివాస్ ను ఉత్తమ జర్నలిస్టుగా ఎంపిక చేశారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో తన సేవలు అందించినందుకు గాను, అలాగే సామాజిక బాధ్యత యువతను తప్పుదోవ పట్టిస్తున్న వైనాన్ని అక్షర రూపేనా సంధిస్తూ ప్రతిక్షణం సమాజ హితం కోసం రాసే ఆర్టికల్స్ విశేష ఆదరణ పొందాయి.

ఈ సందర్భంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం నేడు 12వ తేదీ విజయవాడలోని తుమ్మలపల్లి వారి కళాక్షేత్రంలో... భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి "జస్టిస్ వెంకటరమణ చేతుల మీదుగా అవార్డు ప్రధాన ఉత్సవం జరగనుంది. కవిగా రచయితగా గాయకుడిగా సీనియర్ జర్నలిస్టుగా 18 సంవత్సరాల అనుభవంతో ఎన్నో శాటిలైట్ ఛానల్లో చేసి ప్రస్తుతం జయభేరి పత్రికకు ఎడిటోరియల్ లో చేస్తూ విభిన్న అంశాలపై




**కవిగా రచయితగా గాయకుడిగా సీనియర్ జర్నలిస్టుగా 18 సంవత్సరాల అనుభవంతో ఎన్నో శాటిలైట్ ఛానల్లో చేసి ప్రస్తుతం జయభేరి పత్రికకు ఎడిటోరియల్ లో చేస్తూ విభిన్న అంశాలపై సామాజిక బాధ్యత కలిగిన విధంగా సీనియర్ జర్నలిస్టుగా కడారి శ్రీనివాస్ సంధించిన అక్షరం ఒక్కొక్కటి ప్రభుత్వాలను ఎక్కడికక్కడ నిలదీశాయి. జయభేరి దినపత్రికలో వందలాది ఆర్టికల్స్ సామాజిక స్పృహతో రాసినవే... ఇలాంటి అవార్డు దక్కడం చాలా సంతోషకరమైన విషయం.**







సామాజిక బాధ్యత కలిగిన విధంగా సీనియర్ జర్నలిస్టుగా కడారి శ్రీనివాస్ సంధించిన అక్షరం ఒక్కొక్కటి ప్రభుత్వాలను ఎక్కడికక్కడ నిలదీశాయి. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా మీడియా రంగంలో తనకంటూ ప్రత్యేకంగా కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్ అనే శీర్షిక జయభేరి పత్రిక ద్వారా ఎన్నో రాజకీయ విభిన్న అంశాలపై ఆర్టికల్స్ ను రాస్తూ పత్రిక రంగంలో తనకంటూ ఓ పేరును ఏర్పరచుకున్నారు. అంతేకాకుండా భారత సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం నాకు దక్కిన అరుదైన గౌరవంగా గర్వపడుతున్నాను అంటూ కడారి శ్రీనివాస్ ఉద్విగ్న భరితుడయ్యారు. ఈ సందర్భంగా జయభేరి దినపత్రికలో వందలాది ఆర్టికల్స్ సామాజిక స్పృహతో రాసినవే... ఇలాంటి అవార్డు దక్కడం చాలా సంతోషకరమైన విషయం. ముఖ్యంగా తెలుగు జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మేడవరపు రంగనాయకులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇలాంటి ఎన్నో అవార్డులు భవిష్యత్తులో అందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రంగనాయకులుకి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియజేశారు జయభేరి డైలీ న్యూస్ పేపర్ ఫౌండర్ అండ్ చైర్మన్ మోతె రఘు తిరుపతిరెడ్డి..

## మూడు రంగుల కార్డులు

మందికి సన్న బియ్యం ఇవ్వడం దేశ చరిత్రలోనే గొప్ప కార్యక్రమమని అన్నారు. చేశారు. కేంద్రం మనిషికి 5 కిలోల దొడ్డు బియ్యం ఇస్తుండగా.. తాము 6 కిలోల సన్న బియ్యం ఇస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దొడ్డు బియ్యం ఇవ్వడానికి రూ.10,600 కోట్లు ఖర్చుకాగా, 3.10 కోట్ల మందికి సన్న బియ్యం కోసం రూ.13 వేల కోట్లను వెచ్చించనున్నామని ప్రకటించారు. గురువారం జల సౌధ నుంచి మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ల ఛైర్మన్లతో ఉత్తమ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్కెట్‌లో రూ.40కి కిలో సన్న బియ్యం కొనుగోలు చేసి, పేదలకు ఉచితంగా ఇస్తున్నామని తెలిపారు. గతంలో ఇచ్చిన బియ్యం 8090 శాతం దాకా పక్క దారి పట్టిందని.. ప్రస్తుతం ఇస్తున్న బియ్యం వంద శాతం సద్వినియోగం అవుతుందని చెప్పారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఇక ఏ రాష్ట్రంలో పండనంత వరి ప్రస్తుతం రాష్ట్రంలో పండుతోందని. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో, ఉమ్మడి ఏపీలో కూడా ఈ స్థాయిలో ఉత్పత్తి రాలేదని ఉత్తమ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో వడ్ల సేకరణ కోసం 8,209 కేంద్రాలు పెట్టాలని నిర్ణయం తీసుకున్నామని, ఇప్పటిదాకా 2,573 కేంద్రాలు తెరిచామని వెల్లడించారు. ధాన్యంలో తేమ 17 శాతం పైన ఉంటే కొనుగోలు చేయబోమని చెప్పారు. రాష్ట్రంలో ఈ ఏడాది సన్నబియ్యం పంపిణీ కోసం 30 లక్షల టన్నుల ధాన్యం సిద్ధంగా ఉంచామని ఉత్తమ్ ప్రకటించారు. తెలంగాణ ఏర్పడే నాటికి 90 లక్షల మందికి తెల్లకార్డులు ఉండగా పదేళ్లలో కొన్ని రద్దు కాగా, కొత్తగా ఇచ్చింది 49 వేల కార్డులేనని చెప్పారు. ప్రస్తుతం 2.81 కోట్ల మందికి సన్నం బియ్యం అందుతుండగా, కొత్తగా రేషన్‌కార్డుల దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయితే ఆ సంఖ్య 3.10 కోట్ల మందికి చేరే అవకాశం ఉందన్నారు. ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వనందున హైదరాబాద్‌లో సన్న బియ్యం ఇవ్వడం లేదని, ఎన్నికలు పూర్తి కాగానే ఇస్తామని తెలిపారు.

**పూర్వ వైభవం తెస్తా: ఉత్తమ్**

వాటర్ అండ్ ల్యాండ్ మేనేజ్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ వాలంతరి,కి పూర్వ వైభవం తీసుకువస్తానని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని వాలంతరిని ఆయన సందర్శించారు. ఈ నెల 14న సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా 199 మంది జూనియర్ టెక్నికల్ అధికారులు జేటీవో, 224 మంది అసిస్టెంట్ ఇంజనీర్ల ఏఈ,కు నియామక పత్రాలు అందించే కార్యక్రమం ఉంది. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క, ఎంపీ బలరాం నాయక్‌తో కలిసి ఉత్తమ్ ఏర్పాట్లను పరిశీలించారు.

## కూటమి ప్రభుత్వానిది..

పెద్దకొడుకుగా ఉంటానని చెప్పినట్టే రుజువు చేస్తున్నానని చెప్పారు. శుక్రవారం ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్లమానులో జరిగిన మహాత్మ జ్యోతీరావు పూలే జయంతి వేడుకల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి అక్కడ ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో మాట్లాడారు.

**చరిత్ర మరిచిపోలేని గొప్ప వ్యక్తి పూలే :**

చరిత్రలో శాశ్వతంగా నిలిచేపోయే చాలా కొద్ది మంది వ్యక్తుల్లో జ్యోతిరావు పూలే ఒకరు. బడుగు బలహీనవర్గాల ఆరాధ్య దైవం ఆయన. 198 ఏళ్లయినా ఇంకా పూలే జయంతి జరుపుకుంటున్నామంటే అదే ఆయన మనకు ఇచ్చిన స్ఫూర్తి. స్త్రీ విద్యకు ఆ రోజుల్లోనే అత్యధిక ప్రాధాన్యత ఇచ్చారు. తన సతీమణిని ప్రోత్సహించి దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా చేశారు. బాల్య వివాహాలు, సతీసహగమనాలకు వ్యతిరేకంగా పోరాడారు. రైతుల కష్టాలు తీర్చేందుకు కృషి చేశారు. అంబేద్కర్ సైతం ఆదర్శంగా తీసుకుని ఆయన బాటలో నడిచారంటే పూలే గొప్పతనం అర్థం చేసుకోవచ్చు.

**రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేసింది ఎన్టీఆర్ :**

పూలే బాటలోనే మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలో మహిళా విద్యకు పెద్ద పీట వేసి ఏకంగా మహిళా విశ్వవిద్యాలయాన్ని స్థాపించారు. తెలుగుదేశం పార్టీ స్థాపించే వరకు బీసీలకు న్యాయం జరగలేదు. బీసీలకు జరుగుతున్న అన్యాయాన్ని మొదటగా గుర్తించింది ఎన్టీఆర్. రాష్ట్రంలో బీసీలకు న్యాయం చేస్తున్న ఏకైక పార్టీ టీడీపీ. టీడీపీకి వెన్నుముక బీసీలు... బీసీలను ఆదరించే బాధ్యత టీడీపీది. తనతో సహా ప్రధాని నరేంద్ర మోదీ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్... ఇలా అందరం బీసీల కోసం ఆలోచిస్తున్నాం... వారి కోసం పనిచేస్తున్నాం.

**బీసీల రక్షణ బాధ్యత టీడీపీది :**

అట్రాసిటీ యాక్ట్ ద్వారా ఎస్సీ, ఎస్టీలకు ఎలా అయితే రక్షణ కల్పిస్తున్నామో, త్వరలో బీసీల కోసం ప్రత్యేకంగా రక్షణ చట్టాన్ని తీసుకువస్తాం. దీనిపై సబ్ కమటీ వేశాం. ఆ నివేదిక ఆధారంగా చట్టాన్ని రూపొందిస్తాం. స్థానిక సంస్థల్లో బీసీలకు మేం 34 శాతం రిజర్వేషన్లు ఇస్తే, గత ప్రభుత్వ హయాంలో 24 శాతానికి తగ్గించారు. మేం మళ్లీ 34 శాతానికి మళ్లీ రిజర్వేషన్ పెంచుతాం. నామినేటెడ్ పోస్టుల్లో 33 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేస్తాం.

**బీసీలకు ఎంతో చేశాం... ఇంకా చేస్తాం :**

నాయి బ్రాహ్మణ్ ఫెడరేషన్, ఎంబీసీ ఫెడరేషన్, బీసీలకు కార్పొరేషన్లు, బీసీ భవన్‌లు, బీసీలకు ప్రత్యేక ప్రణాళిక, బీసీ విద్యార్థులకు రెసిడెన్షియల్ స్కూళ్లు, మత్స్యకార పిల్లల కోసం ప్రత్యేకంగా రెసిడెన్షియల్ స్కూళ్లు, విదేశాల్లో చదువుకునేలా రూ.15 లక్షలు ఒక్కో విద్యార్థికి ఆర్థిక సాయం, పోటీపరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు కోచింగ్, అలాగే బీసీ స్టడీ సర్కిళ్లు ఏర్పాటు చేసింది టీడీపీ. డీఎస్సీకి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతి జిల్లా నుంచి 220 మందికి కోచింగ్ అందిస్తాం. ఆదరణ3ని తీసుకువస్తాం.

**ఆగిరిపల్లిలోనూ అన్నా క్యాంటిన్ :**

అందరి ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటిన్లు పెట్టాం. మీ గ్రామంలోనూ త్వరలోనే అన్నా క్యాంటిన్ పెడతాం. డ్వాక్రా సంఘాలు నా మానస పుత్రికలు... లక్ష మంది మహిళల్ని పారిశ్రామిక వేత్తలు చేయాలనుకుంటున్నా. మా అమ్మ కష్టాలు ఎవరికీ కలుగకూడదని దీపం2 పథకం కింద ఉచితంగా 3 సిలండర్లు ఏడాదికి ఇస్తున్నాం. ఎంతమంది పిల్లలుంటే అంతమంది పిల్లలకు 'తల్లికి వందనం' పథకం కింద రూ.15,000 చొప్పున ఇస్తాం. అన్నదాతలకు మే నెల నుంచి ఏడాది రూ. 20,000 ఇస్తాం. అలాగే మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో పరిహారం ఇస్తాం. సంపద సృష్టించి సంక్షేమానికి ఖర్చు పెడతాం. అప్పులు చేసి సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం మరింత నష్టపోతుంది.

**బీసీల ఆదాయం పెరిగేలా ప్రత్యేక కార్యక్రమాలు :**

బీసీల కులవృత్తులు దెబ్బతిన్నాయి. వారి ఆదాయం పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తున్నాం. కల్లుగీత కార్మికులకు మద్యం షాపులు కేటాయిస్తున్నాం. నేతన్నలకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. బీసీలకు సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకునేందుకు 2 కిలోవాట్లకు రూ.80,000, 3 కిలోవాట్లకు రూ.98 వేలు ప్రత్యేకంగా సబ్సిడీ ఇస్తున్నాం. దేవాలయాల్లో పనిచేసే నాయిబ్రాహ్మిణ్‌లకు రూ.15,000 ఉన్న వేతనాన్ని రూ.25,000 వేలు చేశాం.

**పార్థసారధికి అండగా ఉంటాను :**

నూజివీడు నియోజవర్గాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసే వరకు మంత్రి పార్థసారధికి అండగా ఉంటాను. నూజివీడులో జనాభావృద్ధి కూడా తగ్గుతోందని, ప్రతి దంపతులు కనీసం ఇద్దరు చొప్పున పిల్లల్ని కనాలి. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గత ప్రభుత్వ హయాంలో కోర్టు వివాదాల్లో చిక్కుకుపోయింది. మేము ఆ వివాదాలు త్వరగా పరిష్కారమయ్యేలా చూసి... ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

**స్వేచ్ఛను దుర్వినియోగం చేసుకోవద్దు :**

సోషల్ మీడియా నేరస్తులకు అడ్డాగా మారింది. సోషల్ మీడియా ద్వారా ఎవరి వ్యక్తిత్వ హననం చేసినా వాళ్లకు అదే చివరి రోజు అవుతుంది. పిల్లలను మంచి పౌరులుగా తల్లిదండ్రులు తీర్చిదిద్దాలి. తప్పు చేసిన వాళ్ల విషయంలో చండశాసనుడిగా ఉంటా. వివేకానంద రెడ్డిది గుండెపోటు అని మొదట జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయా, తర్వాత తెలిసింది అది గొడ్డలి పోటు అని. తప్పుడు ప్రచారం చేసినా, తప్పుగా మాట్లాడినా చర్యలు తప్పవు. గత ప్రభుత్వ హయాంలో ఎవరూ స్వేచ్ఛగా తిరగలేదు. మా ప్రభుత్వంలో ఇచ్చిన స్వేచ్ఛను ఎవరూ దుర్వినియోగం చేసుకోకండి.

## ఆడ బిడ్డలపై సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు

✍ జయభేరి, అమరావతి:


సోషల్ మీడియాలో ఆడ బిడ్డలపై ఇష్టానుసారం పోస్టులు పెడితే వారికి అదే చివరిరోజు అని సీరియస్ వార్నింగ్ ఇచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు. ఏలూరు జిల్లా ఆగిరి పల్లి జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. సోషల్ మీడియా నేరస్థుల అడ్డాగా మారిపోయే పరిస్థితి వచ్చిందన్నారు సీఎం చంద్రబాబు.. ఎవరైనా సరే వ్యక్తిత్వ హననానికి పాల్పడితే అదే చివరి రోజు అని హెచ్చరిస్తున్నా అన్నారు. మహిళల ను గౌరవ ప్రదంగా బతక నివ్వాలని చేతనైతే విలు వలు నేర్పించాలన్నారు. వైఎస్ భారతిపై చేసిన అసభ్య వ్యాఖ్యల సందర్భంలో చంద్రబాబు కామెంట్స్ చర్చనీయాంశంగా మారాయి. జ్యోతిరావు పూలే అందరికి ఆదర్శం సమానత్వం మానవతా విలువలు పూలే సొంతం అన్నారు చంద్రబాబు బీసీలు టీడీపీకి వెన్నెముక జిల్లాల వారీగా బీసీల అభివృద్ధికి ముందుకు వెళుతున్నామన్నారు. ప్రధాని నరేంద్ర మోడీతో కలిసి నేను పవన్ కల్యాణ్ అభివృద్ధి పై దృష్టి పెట్టాం. జీరో పవార్టీ వినూత్న కార్యకమం. పి4 కోసం తెలుగులో పేరు వెతికాం. కానీ, దొరకలేదు సమాజం లో ఎంతో మంది గొప్పవా రు అయ్యారు ఆగిరిపల్లి లో 206 కుటుంబాలు పేదరికంలో ఉన్నాయి మార్గదర్శిలు వచ్చి ఈ కుటుంబాలను ఆదుకోవాలి. ఆగిరిపల్లి లో ఇల్లు లేని వారికి ఇల్లు కట్టించే బాధ్య త జిల్లా కలెక్టర్ యంత్రాంగం తీసుకోవాలన్నారు. విద్యుత్ మరుగుదొడ్లు మంచి నీరు. ఇలా అన్ని అంశాల్లో జిల్లా యంత్రాంగం బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఇక, ఆగిరిపల్లిలో పి4లో భాగంగా కొన్ని కుటుంబాల బాధ్యతలను నూజివీడు సీడ్స్ అధినేతకు ప్రభాకర్ కు అప్పగించారు సీఎం చంద్రబాబు..ఏలూరు జిల్లా ఆగిరిపల్లి మండలం వడ్ల మానులో పర్యటించారు సీఎం చంద్రబాబు కులవృత్తులు చేసుకునే వారి ఇళ్లకు వెళ్లారు. కులవృత్తుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బీసీ వర్గానికి చెందిన నక్కబోయిన కోటయ్య ఇంటికి వెళ్లిన సీఎం కోటయ్య పశువుల పాకను పరిశీలించారు..గేదెల పెంపకం ద్వారా వచ్చే ఆదాయాన్ని అడిగి తెలుసుకున్నారు.

# అంతాయాపల్లిలో ఘనంగా కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ




✍ జయభేరి, మేడిపల్లి :

శామీరేపేట్ మండలంలోని అంతాయాపల్లి గ్రామంలో ఉన్న SNR పుష్ప కన్వెన్షన్ హాల్‌లో కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం అత్యంత వైభవంగా, విజయవంతంగా నిర్వహించబడింది. పేద కుటుంబాల్లో పెళ్లిళ్లు జరిపేందుకు ఆర్థిక సహాయంగా ప్రభుత్వం అందిస్తున్న ఈ పథకం ద్వారా అనేక మంది లబ్ధిదారులు చక్కటి మద్దతును పొందుతున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు వజ్రెష్ యాదవ్, హాజరై లబ్ధిదారులకు స్వయంగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "ఈ పథకాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే కాకుండా, సామాజిక న్యాయాన్ని సాధించడంలో కీలకంగా మారుతున్నాయి" అని పేర్కొన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లబ్ధిదారులకు మేడిపల్లి మండల MRO హసీనా చేతుల మీదుగా చెక్కులు అందజేయడంలో ప్రముఖంగా పాల్గొన్నవారు బీ బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్, పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, మాజీ మేయర్ అమర్ సింగ్, మాజీ డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు బీంరెడ్డి నవీన్ రెడ్డి, సుభాష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజిరెడ్డి రెడ్డి, యాసారం మహేష్, బోడిగె కృష్ణ గౌడ్, కవడపు రాంరెడ్డి,కవిడె కుమార్, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. "ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకోవాలి అనే సంకల్పంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు మేము పాటుపడుతున్నాం. లబ్ధిదారుల ముఖాల్లో సంతోషాన్ని చూడగలగడం మా ధ్యేయాన్ని నెరవేర్చినట్టు అనిపిస్తోంది. ఈ తరహా సంక్షేమ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడం మనందరి బాధ్యత" అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల అధ్యక్షులు, మున్సిపల్ అధ్యక్షులు, మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## వీర హనుమాన్ విజయయాత్రకు విరాళం

- BRS రాష్ట్ర నాయకులు నేనావత్ కిషన్ నాయక్

✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణం లో నేడు జరిగే విశ్వహిందూ పరిషత్ ,బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర కు BRS రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ కు ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక ను అందజేశారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సబ్యులకు 30,000 వేల రూపాయల విరాళం ను అందజేశారు BRS రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్. నేనావత్ కిషన్ నాయకుని వీర హనుమాన్ విజయ యాత్ర కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించి అభినందనలు తెలియజేసినారు.

## మహాత్మా జ్యోతిరావ్ పూలె 198వ జయంతి




✍ జయభేరి, దేవరకొండ :

దేవరకొండ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సేవాసదనం నందు మహాత్మా జ్యోతిరావ్ పూలె 198వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్ పూలమాల అలంకరణ చేసి, జ్యోతి ప్రజ్వలన కావించి నివాళులు అర్పించినారు. అనంతరం వారు మాట్లాడుతూ పూలె సమాజ సేవా, స్త్రీ విద్య, బలహీన వర్గాల అభ్యున్నతి కొరకు 150 సంవత్సరాల క్రితమే వారు పాటుపడినారు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు తాడిశెట్టి నరసింహ, కార్యదర్శి అంకం చంద్రమౌళి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ షరీఫ్, ఆడిటర్ కాశిమల్ల చెన్నయ్య, గుమ్మడవల్లి కోటయ్య, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ పూలే జన్మదిన వేడుకలు




✍ జయభేరి, దేవరకొండ :

జ్యోతిరావ్ పూలే జన్మదిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గురుకుల మహిళా డిగ్రీ కళాశాలయందు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ డిపార్ట్మెంట్ సంబంధించిన బిఏ విద్యార్థినిలు పాల్గొనడం జరిగింది. వీరితోపాటు ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 ఏ మీనేశ్వరి ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 డాక్టర్.ఎ. శ్యామల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం హరి ప్రియ, వైస్ ప్రిన్సిపల్ ఎన్. శ్వేత అదేవిధంగా ఆర్ట్స్ డిపార్ట్మెంట్ అధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రిన్సిపల్ మాట్లాడుతూ జ్యోతిరావ్ పూలే సమాజానికి చేసిన సేవ గురించి, విద్యను గురించి, బాల్య వివాహాల గురించి మరియు కులమత రుగ్మతల గురించి వివరిస్తూ మాట్లాడటం జరిగింది. జ్యోతిరావ్ పూలే జన్మదినం సందర్భంగా ర్యాలీ, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అలాగే విద్యార్థినిలు వారి వారి అమూల్యమైన మాటలను సంభాషించారు.

## మనిషిని మహోన్నతుడిగా తీర్చిది విద్య ఒక్కటే

- మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, కాప్రా :



మనిషిని మహోన్నతుడిగా తీర్చిదిద్దేది విద్య ఒకటే అని మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. అందరికీ విద్యను అందించేలా కృషిచేసిన మహనీయుడు, తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా సైనిక్ పూరి లో జరిగిన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది పూలే. సామాజిక ఉద్యమాల మార్గదర్శి మహాత్మా జ్యోతిరావు పూలే చదువు లేనిదే జ్ఞానం లేదు, జ్ఞానం లేనిదే పురోగతి లేదు అనే సత్యాన్ని గ్రహించి 19వ శతాబ్దపు తొలినాళ్లలో నిమ్న జాతుల కోసం, మహిళల కోసం దేశంలో మొదటిసారిగా పాఠశాలలను ఏర్పరిచిన మహనీయుడు జ్యోతి రావు పూలే. విద్యావ్యాప్తి ద్వారా కుల వివక్షతను, సాంఘిక దురాచారాలను, మూడనమ్మకాలను నిర్మూలించేందుకు కృషిచేశారు. కులం పేరుతో తరతరాలుగా అన్ని రకాలుగా అణచివేతలకు వివక్షతలకు గురయిన బడుగు, బలహీన వర్గాలలో ఆత్మస్థైర్యం కల్పించి, వారి హక్కుల కోసం పోరాడి, సాధికారత కోసం కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావ్ పూలే జయంతి వేడుకలు

- బారాస నాయకుడు పిట్టల నరేష్ ముదిరాజ్

✍ జయభేరి, ఉప్పల్ :



చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు పిట్టల నరేష్ ముదిరాజ్ ఆద్వర్యం లో చిల్కానగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలె చిత్రపటానికి స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం పిట్టల నరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ..మహాత్మజ్యోతిరావు పూలే భారత దేశంలో ఒక గొప్ప సామాజిక సంఘ సంస్కర్తగా విద్యావేత్తగా రచయితగా ఉద్యమకారుడుగా ఆయన ముఖ్యంగా అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడారని మహిళా విద్యకు పునాదిగా తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి తొలి బాలికల పాఠశాలను స్థాపించారని ఇది భారతదేశంలో తొలి బాలికల పాఠశాలని ఆయన అన్నివర్గాలకు విద్యను అందించాలన్న సంకల్పంతో పాఠశాలలు గ్రంథాలయాలు స్థాపించారని బాల్యవివాహాన్ని వ్యతిరేకిస్తూ బాలికలకు విద్య అవసరమని ఆయన రచించిన గులాం గిరి అనే గ్రంథం అణగారిన వర్గాలకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని ఆహ్ మా మహనీయుణ్ణి కొనియాడారు. ఈ కార్యక్రమం లో స్థానిక బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు అంబటి జగదీష్ ముదిరాజ్, జల్లి మోహన్, పల్లె నర్సింగ్ రావు, గుడి మధుసూధన్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్, మాస శేఖర్, ఆకిటి బాల్ రెడ్డి, ఎడ్ల పరమేశ్వర్, మాటేటి కైలాసం నేత, యండి అఫ్సర్ భాయ్, శనిగరం తిరుమలేష్, కొంపల్లి రాజ్ కుమార్, ప్రతాప్ రెడ్డి, గిరెడ్డి జనార్ధన్ రెడ్డి, సకినాల ప్రసాద్ నేత, బండి శ్రీను, సదానంద్ చారి, మారపాక సాయిలు, దాసరి సిద్దయ్య, కొండ్ర రాములు, నిమ్మనగోటి యాదగిరి, పోచయ్య, డి పురుషోత్తం, రాంనర్సయ్య, జిక్కి, నర్సింహా, రాంచందర్, పొడిశెట్టి కృష్ణ, ముస్క అశోక్, దరిపెల్లి ఉపేందర్, కల్వల సంతోష్, పాలమాకుల సురేష్, సీత, రాజు యాదవ్, బొబ్బాల నవీన్ రెడ్డి, పొట్ట వినోద్, పొట్టోలు రాజు, యాసరేని నరేష్, చౌడబోయిన రాజు, ఎల్లబోయిన ప్రవీణ్, దాచేపల్లి సాయి కుమార్, బండి లింగన్న తదిరులు పాల్గొన్నారు.

## 79వ వార్డులో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే పంచకర్ల ప్రజా దర్బార్

✍ జయభేరి, పరవాడ:



జీవీఎంసీ 79 వ వార్డు పరిధిలో దేశపాత్రునిపాలెం గ్రామం, జాజులవానిపాలెం మరియు లంకెలపాలెం గ్రామాలలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అధికారులతో కలిసి పర్యటించారు. ఈ కార్యక్రమంలో 79 వ వార్డులో ఉన్న సమస్యల పైన ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు. అలాగే లంకెలపాలెం గ్రామంలో నిత్యం బొగ్గు లారీలు, ఫ్లయస్ లారీల వలన వస్తున్న పొల్యూషన్ దృష్టిలో పెట్టుకుని వేరే ఎన్ టి పి సి రైల్వే ట్రాక్ అనుసంధానంగా రహదారి నిర్మించుటకు స్థల పరిశీలన చేశారు. లంకెలపాలెం రైల్వే అండర్ బ్రిడ్జి కట్టుటకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో దుల్ల రామానాయుడు,పిల్లా శివకృష్ణ, బుగిడి రామ గోవిందరావు, మోటూరి సన్యాసినాయుడు, బొద్దపు శ్రీనివాస్, సుందరపు శ్రీనివాస్, వియ్యపు చిన్న, బొండా అప్పారావు మాస్టారు, బలిరెడ్డి అప్పారావు, కరణం నరసింగరావు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లపోచంపల్లిలో స్వచ్ భారత్

✍ జయభేరి, మేడ్చల్ :

డాక్టర్ బాబా సాహెబ్ అంబేత్కర్ జయంతి వారోత్సవాల సందర్భంగా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో గల హనుమాన్ మందిరంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ నాయకులు పట్లోళ్ల విక్రమ్ రెడ్డి, భాజపా జిల్లా నాయుకులు అమరం మోహన్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రణజిత్ మోహన్, భాజపా నాయకులు జైతువాలా కిషన్, కృష్ణ, మహేష్ యువమోర్చ నాయకులు విక్రమ్, నవీన్,శ్రీకాంత్,అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి

దొంత సుధాకర్ నివాళులు అర్పించారు



✍ జయభేరి, సైదాపూర్ :

మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా పూలేకు సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమన్నీ ఉద్దేశించి మాట్లాడుతూ.. సామాజిక సమానత్వానికి, మహిళా విద్యకు మార్గదర్శకులు జ్యోతిరావు పూలేగారు. అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త ఆయన. నేడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా నివాళులు' అని చెప్పుకొచ్చారు. ఈ కార్యమాన్ని వే.సైదాపూర్ వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అందించారు. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎర్రల శ్రీనివాస్, సింగిల్ విండో డైరెక్టర్లు బొమ్మగాని రాజు, మునిపాల రవి,కూతురు విధ్వాన్ రెడ్డి, అందె వెంకటేశ్వర్లు,మేకల రాజు, వేముల సురేష్, అమరగొండ రవి, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు,గొల్లపల్లి యాదగిరి, వెల్ది రాజు,కిషన్ నాయక్, జంపాల కర్ణకర్,యూత్ కాంగ్రెస్ పార్టీ హుస్నాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బోనగిరి అనిల్, వివిధ గ్రామాల యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బోనగిరి సందీప్, వేముల సునీల్, తిప్పరపు సాయికిరణ్ , యూత్ నాయకులు మాడేపు రాహుల్, శివ, కార్యకర్తలు, ప్రజలు, నాయకులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సామాజిక రుగ్మతలపై పోరాడిన తొలి తరం సామాజిక విప్లవయోధుడు



✍ జయభేరి, ఉప్పల్ :

జ్యోతి రావు పూలే సర్కిల్ జయంతి సందర్భంగా మల్లాపూర్ లోని ఎలిఫెంట్ సర్కిల్ వద్ద గల ఆయన విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డితో కలిసి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ.. అవిభక్త భారత దేశంలోనే అంటరానితనం, సామాజిక రుగ్మతలపై పోరాడిన తొలి తరం సామాజిక విప్లవయోధుడు, బాలికలు, మహిళల విద్యా వికాసం కోసం, వితంతువుల హక్కుల కోసం కృషి సల్పిన గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



✍ జయభేరి, ఉప్పల్ :

అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరి మీద వుండాలి అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం రామంత పూర్ డివిజన్ పరిధిలోని న్యూ గోకుల్ నగర్ లో అయ్యప్ప దేవాలయంలో విగ్రహ పుర్ణార్ ప్రతిష్ట కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, బన్నల ప్రవీణ్ ముదిరాజ్ , పవన్, శ్రీనివాస్ రెడ్డి కిషోర్ జాహాగీర్ చంద్ పాష BRS పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేతన్నలు.. రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా ప్రభుత్వ పాలన

- రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- 34 కోట్లతో నేతన్న లకు లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి
- నేతన్న జీవనోపాధి కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా 900 కోట్ల ఆర్డర్లు అందించాం.
- అపెరల్ పార్క్ లో మరో పరిశ్రమ యూనిట్ ను ప్రారంభించిన మంత్రులు



**జయభేరి, రాజన్న సిరిసిల్ల:**

నేతన్నలు, రైతన్నల సంక్షేమం ప్రాధాన్యతగా రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని అపెరల్ పార్క్ లో 7.6 ఎకరాల విస్తీర్ణంలో 62 కోట్లతో లక్షా 73 వేల చదరపు అడుగుల పంక్చుయేట్ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్ టెక్స్ పోర్ట్, యూనిట్ ను శుక్రవారం చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పరిశ్రమ శిలా ఫలకాన్నీ ఆవిష్కరించారు. యూనిట్ లోని ఉత్పత్తి ప్రక్రియను పరిశీలించారు. అనంతరం యూనిట్ లోని ఉద్యోగుల తో ముచ్చటించారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ.. నేతన్నల జీవనోపాధి కల్పించే విధంగా సిరిసిల్ల గడ్డ మీద వర్కర్ టూ ఓనర్, అపెరల్ పార్క్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రైతన్నలు, నేతన్నల సంక్షేమమే ప్రభుత్వ ప్రాధాన్యత అని, వీరిని దృష్టిలో పెట్టుకుని మౌలిక వసతులు కల్పిస్తూ రాష్ట్ర యువతకు అవకాశాలు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 20 వేల 600 కోట్ల రూపాయల రైతులకు ఏక కాలంలో రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని, నేతన్నలకు కూడా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా 34 కోట్ల రూపాయలతో లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశామని మంత్రి తెలిపారు. నేతన్నలకు పెండింగ్ లో ఉన్న 914 కోట్ల బకాయిలు విడుదల చేయడం జరిగిందని అన్నారు. ఒకే రోజు వివిధ పథకాల క్రింద 290 కోట్ల నిధులు జమ చేసామని, చేనేత భరోసా, చేనేత బీమా పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖలలో అవసరమైన వస్త్రాలను చేనేత కార్మికుల ద్వారానే కొనుగోలు చేస్తున్నామని, ఇప్పటికే కార్మికులకు 900 కోట్ల రూపాయల ఆర్డర్స్ ప్రభుత్వం అందించిందని అన్నారు. ముఖ్యమంత్రితో చర్చించి త్వరలోనే వర్కర్ టు ఓనర్ కార్యక్రమం పునరుద్ధరిస్తామని అన్నారు. చేనేత రంగానికి చెందిన పరిశ్రమలను సిరిసిల్ల , వరంగల్ వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్నామని, దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న చేనేత కార్మికులు తిరిగి వచ్చేలా మౌలిక వసతుల కల్పన కృషి చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వం ఏ పని చేసినా తెలంగాణ ప్రజల కష్ట ఫలితం మాత్రమేనని అన్నారు. కేంద్రాన్ని పోషించే రాష్ట్రాలలో తెలంగాణ ముందు వరుసలో ఉంటుందని అన్నారు.

పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ హయాంలో నేతన్నలు కాపాడేందుకు వీలుగా అన్ని చర్యలు తీసుకున్నామని అన్నారు. నేతన్న లకు అంత్యోదయ కార్డులను గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. టెక్స్ పోర్ట్ సంస్థ ప్రతినిధులతో చర్చించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించి నేడు ఈ పరిశ్రమను ప్రారంభించామని అన్నారు. సిరిసిల్ల నేతన్న లకు దేశవ్యాప్తంగా గుర్తింపు సాధించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. వేములవాడ దేవాలయ అభివృద్ధికి రాష్ట్ర బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించామని అన్నారు. శాతవాహన విశ్వ విద్యాలయాన్ని తమ ప్రభుత్వం స్థాపించిందని, దీనికి సంబంధించి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాలలను మళ్లీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా పరిధిలో నీటి పారుదల సౌకర్యం, రహదారుల సౌకర్యం, విద్యా, వైద్య సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తున్నామని, అన్ని రంగాలలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని ముందు వరుసలో ఉంచుతామని అన్నారు. స్థానికులకు వేల సంఖ్యలో ఉపాధి అవకాశాలు కల్పించే ఇటువంటి పరిశ్రమకు భవిష్యత్తులో ఎటువంటి అవసరమున్న ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని అన్నారు.

బీసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. బెంగళూరు నగరానికి చెందిన టెక్స్ పోర్ట్ సంస్థ అప్పెరల్ పార్క్ లో 62 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడం చాలా సంతోషమని, భవిష్యత్తులో పరిశ్రమ విస్తరణకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని, టెక్స్ పోర్ట్ సంస్థ ఇక్కడ మరింత విస్తరించాలని, స్థానికులకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించాలని మంత్రి ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖలలో అవసరమైన బట్టలను చేనేత కార్మికుల నుంచి సేకరిస్తున్నామని, మహిళా సంఘాలకు ప్రభుత్వం రెండు చీరలు ఇవ్వాలని నిర్ణయించిందని వీటి ఆర్డర్లను కూడా సిరిసిల్ల నేతన్నలకే ప్రభుత్వం అందించిందని అన్నారు. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం సన్న బియ్యం పథకం అమలు చేస్తుందని వివరించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ. చేనేత కార్మికులకు లక్ష రూపాయల రుణ మాఫీ పూర్తి చేశామని, మహిళా సంఘాలలో ఉన్న 65 లక్షల మంది మహిళలకు ఉచిత 2 చీరలు పంపిణీ చేయాలనే నిర్ణయించి ఆ ఆర్డర్ ద్వారా చేనేత కార్మికులకు ఉపాధి కల్పన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. ఈ ప్రాంతంలో కాటన్ పరిశ్రమ, పాలిస్టర్ పరిశ్రమ, అనుబంధ రంగ పరిశ్రమలు తీసుకొని రావాలని, ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని ఆయన మంత్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రజల చిరకాల కోరిక నూలు డిపోను కూడా వేములవాడ పట్టణంలో 50 కోట్లతో ఏర్పాటు చేసుకున్నామని, దీని వల్ల 99 సంఘాలకు ఇప్పటివరకు సబ్సిడీ పై నూలు అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, కంపెనీ సీఈఓ చంద్రశేఖర్ ఎస్పీ మహేష్ బీ గీతే, సెస్ ఛైర్మన్ చిక్కాల రామారావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, సిరిసిల్ల ఆర్డీవో రాధా బాయ్, వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ ఏడీ రాఘవేందర్, ప్రజా ప్రతినిధులు ప్రజలు కంపెనీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భవనానికి స్థలం మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

**జయభేరి, పరవాడ:**

అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రంలో డా!బిఆర్.అంబేద్కర్ భవనం నిర్మాణానికి స్థలం మరియు విగ్రహాలకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ స్థానిక పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కు పరవాడ మండలం ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు ఈ మేరకు శుక్రవారం పరవాడ జనసేన పార్టీ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ను కలిసి వినతిపత్రం అందజేశారు.పరవాడ మండలంలో గల ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతి యువకులందరికి ఎన్టీపిసి మరియు ఫార్మసిటీ పరిశ్రమలలో ఉద్యోగ ఉపాధి కల్పించాలని మండలంలో గల దళిత గ్రామాల్లో మౌలిక సదుపాయములు (డ్రైనేజ్, రోడ్స్, స్ట్రీట్ లైట్స్,సామాజిక భవనాలు మెదలగు వాటికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళితులకు కేటాయించిన నిధులను దళిత గ్రామాల్లోనే అభివృద్ధికి ఖర్చు చేయాలని దళితులకు కేటాయించిన భూములు వారికే ఇప్పించాలని పరవాడ మండలం దళిత నాయుకులు కోరారు ఈ కార్యక్రమంలో ఎండి రాజు, ఈరుగుల లక్ష్మీప్రసాద్,శివలంక నరసింగరావు,కణితి చిన సోమేశ్వర రావు,సమ్మంగి సోమేశ్వరరావు,ఎన్వీ సోమరాజు,జె.ప్రేమ్ కుమార్, ఈతపాక అప్పలరాజు,ఈతలపాక నూకరాజు,జె.మధు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 11:**

శుక్రవారం పరకాల పట్టణ కేంద్రంలోని నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయం ముందు ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ను పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలను సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా, బలోపేతం చేయడానికి ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లు దోహదపడతాయని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళా అభ్యున్నతికి పెద్దపీట వేస్తుందని, మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని, వారికి కావాల్సిన ప్రోత్సాహకాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

ఎస్ ఎఫ్ ఐ



**జయభేరి, పరకాల, ఏప్రిల్ 11:**

పరకాల పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే వేడుకలు పరకాల పట్టణంలో గౌట్ స్కూల్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ భారత సాంఘిక విప్లవ పితామహుడు మహాత్మ జ్యోతిరావు పూలే మహారాష్ట్ర పూణేలో 1827 ఏప్రిల్ 11న అట్టడుగు వర్గాల్లో జన్మించి ఆనాటి మను ధర్మం నాలుగు పాదాల నడుస్తుంది కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న సమాజంలో పురుషులకు సమానంగా ఏమాత్రం అవకాశాలు పంచుకునే పరిస్థితి స్త్రీలకు లేదు అన్నారు. ముఖ్యంగా బాలికలు పాఠశాలకు వెళ్లి చదువుకోవడం తప్పుగా భావించేవారు అటువంటి పరిస్థితులను మార్చాలని పూలే నడుం బిగించారు. మహిళల కోసం ప్రత్యేక పాఠశాలను నిర్మించాలన్నారు. ఈరోజు మహిళలు సమాజంలో గౌరవంగా తిరుగుతున్నారంటే మహాత్మ జ్యోతిరావు వలనే అన్నారు. ఈ కార్యక్రమంలో గౌట్ హైస్కూల్ ప్రిన్సిపల్ ఎండి గౌస్, భాస్కర్ సరస్వతి , ఉదయ్ విజయ్ రామ్మోహన్ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి

- నివాళులు అర్పించిన బిఆర్ ఎస్ నాయకులు



**జయభేరి, హాసన్ పర్తి, ఏప్రిల్ 11:**

కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశ చరిత్ర కులవ్యవస్థతో లోతుగా ముడిపడి ఉందనీ, ఈ కఠినమైన సామాజిక నిర్మాణాన్ని ప్రశ్నించిన అనేక మంది నేతలలో మహాత్మా జ్యోతిరావు పూలే ప్రముఖ వ్యక్తినీ కొనియాడారు. కేవలం వివక్షను ఎదిరించడమే కాకుండా, సామాజిక న్యాయ ఉద్యమాలకు పునాది వేసి కులం, సంఘర్షణ, సిద్ధాంతాలపై ఆయన చూపిన దృక్పథం విప్లవాత్మకమైనది. ఆయన పోరాటం కేవలం అసమానతను నిరసించడానికి మాత్రమే కాదు, సమానత్వం మరియు న్యాయంపై ఆశయాన్ని నిర్మించేందుకు కూడా సాగింది. విద్యకు ప్రాముఖ్యత ఇవ్వడంలో బాగంగా ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే కి ముందుగా విద్యాభ్యాసం కావించి ఆమె సహకారంతో, బాలికల కోసం దేశంలోని మొట్టమొదటి పాఠశాలను స్థాపించారు. ఆయన పాఠశాలలు దళితులకు స్త్రీలకు విద్యను అందించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగాల విక్టరీబాబు, బండి రజినికుమార్, జెట్టి రాజేందర్, చుంచు రాజేందర్, మేకల రాజు (సోమిడి రాజు) తదితరులు పాల్గొన్నారు.

# గ్లాండ్ ఫార్మ పరిశ్రమలలో కాంట్రాక్టర్ కార్మికుడు మృతి

**జయభేరి, పరవాడ:**




అనకాపల్లి జిల్లా పరవాడ మండలం గ్లాండ్ ఫార్మ పరిశ్రమలలో కాంట్రాక్టర్ కార్మికుడు పని చేస్తూ కుప్పకూలిపోయాడు దీన్ని తెలుసుకున్న యాజమాన్యం వెంటనే స్పందించి హాస్పిటల్ తరలించగా మార్గమధ్యలోనే మృతి చెందాడు. బవిరిశెట్టి నాగేశ్వరరావు, వయస్సు 52 పరిశ్రమలో క్లీనింగ్ పనులు నిర్వహిస్తుండగా క్లీనింగ్ మిషన్ నడుపుతూ ఒక్కసారిగా కుప్పకూలి మృతి చెందినట్లు యాజమాన్యం తెలియజేస్తుంది. దీనిపై సమగ్ర విచారణ చేసి కార్మిక కుటుంబం ఆదుకోవాలని ప్రతి ఆరు నెలలకి ఒకసారి ఫార్మా పరిశ్రమల్లో కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఫార్మాసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. మృతి చెందిన కార్మికుడు నాగేశ్వరరావు అనకాపల్లి మండలం తుంపాల గ్రామానికి చెందిన కార్మికుడు. పరిశ్రమలో గత మూడు సంవత్సరాలుగా పనిచేస్తున్నాడు. కార్మికుల యొక్క రక్షణ భద్రత సంక్షేమాన్ని యాజమాన్యాలు నిత్యం పర్యవేక్షించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. కార్మికుటమన్న ఆదుకోవడానికి ప్రభుత్వం, యాజమాన్యం వెంటనే చర్యలు చేపట్టాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. పరిశ్రమ గేటు వద్ద మీడియాతో జరిగిన సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి వివి శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు టి మల్లేశ్వరరావు, కే కృష్ణ,బొద్దపు చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

- బిసి సంఘ సంస్కరణకర్త మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ నియోజకవర్గం ఉపాధ్యక్షులు ఇరగ దిండ్ల కృష్ణ మాట్లాడుతూ అతను అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసాడు. 1873 సెప్టెంబరు 24న, పులే తన అనుచరులతో కలిసి, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్య శోధక్ సమాజ్ (సొసైటీ ఆఫ్ సీకర్స్ ఆఫ్ ట్రూత్) ను ఏర్పాటు చేశాడు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన ఈ సంఘంలో అన్ని మతాలు, కులాల ప్రజలు కూడా చేరవచ్చు. లాగ్రేంజ్ లోని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పులే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డాడు. అతను, అతని భార్య సావిత్రిబాయి పులే భారతదేశంలో మహిళా విద్యకు మార్గదర్శకులు. అతను మహిళలకు, తక్కువ కుల ప్రజలకు విద్యను అందించే ప్రయత్నాలకు ప్రసిద్ధి చెందాడు. పులే బాలికల కోసం మొదటి పాఠశాలను 1848లో పూణేలో ప్రారంభించాడు. అతను వితంతువుల కోసం ఒక గృహాన్ని కూడా స్థాపించాడు. భారతదేశ బాలికల కోసం ఒక పాఠశాల ప్రారంభించిన మొట్ట మొదటి స్థానిక భారతీయులలో ఈ జంట ఉన్నారు. విద్య యొక్క విశ్వీకరణను సమర్థించిన మొదటి సంస్కర్త కూడా ఆయనే. ఈ కార్యక్రమంలో ఏకుల రాజారావు, కూరెళ్ళ కృష్ణ చారి, రాస మల్ల నాగయ్య, గౌరోజు బ్రహ్మాచారి,కానుగుల మోహన్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర దేవరకొండ యందు జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి జ్యోతిరావు పూలే చిత్రపటానికి ప్రధానోపాధ్యాయులు చేరుపల్లి శ్రీనివాస్ పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్య నాయక్, సంతోష్ రెడ్డి ,నాగరాజు, శ్రీపతిరావు ,శ్రీనయ్య, ఆబీదలి, పండరినాథ్, చంద్రయ్య, వినయ్ కుమార్, జగదీష్, శోభారాణి, కళ్యాణి, మెర్లిన్, వెంకటేశ్వర్లు, మేరీ రవికుమార్, గిరి సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ లో వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

- వాహన తనిఖీలలో మద్యం సేవించి వాహనాలు నడిపిన 15 మందికి జరిమానా
- గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి

**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 11 :**

గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో పిడిచెడ్ రోడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తూప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్డు, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్డు పరిసర ప్రాంతాలలో వాహనాలు తనిఖీ చేయగా, 15 మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా శుక్రవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రియాంక ముందు హాజరుపరచగా విచారణ చేసి 15 మందికి 7,500 రూపాయల జరిమాన, ఒక వ్యక్తికి 2 రోజుల జైలు శిక్ష విధించారు.




**జైలు శిక్ష పడిన వారి వివరాలు**

బానోతు ప్రవీణ్ కుమార్ తండ్రి వాల్యా నివాసం మల్కపేట్,మండలం నర్మెట జిల్లా జనగామ. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మురళి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.



# చెన్నై చిత్తుచిత్తుగా.. కోల్‌కతా భారీ విజయం

- ధోనీ కెప్టెన్సీలోనూ మారని కింగ్స్ రాత
- బ్యాటింగ్ వైఫల్యంతో అవమానకర ఓటమి
- సునీల్ నరైన్ ఆల్‌రౌండ్ షో

**జయభేరి, చెన్నై :**

ఐపీఎల్‌లో ఐదు సార్లు చాంపియన్ చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే)కు ఈ సీజన్‌లో సారథి మారినా ఆ జట్టు రాత మారలేదు. రుతురాజ్ గాయపడటంతో దిగ్గజ సారథి మహేంద్రసింగ్ ధోనీ కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టినా.. చెపాక్ వేదికగా కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్)తో జరిగిన మ్యాచ్‌లో ఆ జట్టు 8 వికెట్ల తేడాతో ఘోర ఓటమిని మూటగట్టుకుంది. బ్యాటింగ్ వైఫల్యంతో మొదట బ్యాటింగ్ చేసిన సీఎస్‌కే.. 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 103 పరుగులకే పరిమితమైంది. అందరూ విఫలమైనా గుడ్డిలో మెల్లలా శివమ్ దూబె (29 బంతుల్లో 31 నాటౌట్, 3 ఫోర్లు) ఫర్వాలేదనిపించాడు. 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' సునీల్ నరైన్ (3/13) బంతితో పాటు బ్యాట్ (18 బంతుల్లో 44, 2 ఫోర్లు, 5 సిక్సర్లు)తోనూ రాణించి కేకేఆర్ విజయంలో కీలకపాత్ర పోషించాడు. ఛేదనను కోల్‌కతా 10.1 ఓవర్లలోనే దంచేసింది. ఈ సీజన్‌లో కోల్‌కతాకు ఇది మూడో విజయం కాగా చెన్నైకి ఇది వరుసగా ఐదో ఓటమి.

31/2. తొలి పవర్ ప్లే ముగిసేసరికి చెన్నై స్కోరిది. ప్రత్యర్థి జట్లన్నీ పవర్ ప్లేలో వీరబాదుడు బాదుతూ వీలైనన్ని ఎక్కువ పరుగులు రాబడుతుంటే చెన్నై ఆటతీరు మాత్రం నానాటికీ తీసికట్టుగా మారుతుందనడానికి ఈ స్కోరే నిదర్శనం. ఈ సీజన్‌లో దారుణంగా విఫలమవుతున్న రచిన్ (4) మళ్లీ నిరాశపరచగా కాన్వే (12), రుతురాజ్ స్థానంలో వచ్చిన త్రిపాఠి (16) అతడినే అనుసరించారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో ప్రమోషన్ పొందిన విజయ్ శంకర్ (29) నిలదొక్కుకున్నట్టే కనిపించినా స్పిన్నర్ల రాకతో అతడూ నిష్క్రమించాడు. కోల్‌కతా స్పిన్నర్ల ధాటికి చెన్నై మిడిలార్డర్ పేకమేడలా కుప్పకూలింది. అశ్విన్ (1) సింగిల్ డిజిట్‌కే పరిమితమవగా జడేజా, దీపక్ హుడా డకౌట్ అయ్యారు. చెన్నై భారీ ఆశలు పెట్టుకున్న సారథి ధోనీ (1) కూడా ఒక్క పరుగుకే పెవిలియన్ చేరాడు.

దూబె ఆఖరిదాకా క్రీజులో నిలిచినా అతడూ బ్యాట్ ఝుళిపించలేకపోయాడు. ఐపీఎల్‌లో చెన్నైకి ఇది రెండో అత్యల్ప స్కోరు కాగా చెపాక్‌లో ఇదే మొదటిది. నరైన్‌తో పాటు కోల్‌కతా బౌలర్లలో వరుణ్ చక్రవర్తి (2/22), హర్షిత్ రాణా (2/16) పొదుపుగా బౌలింగ్ చేసి చెన్నైని కట్టడిచేశారు.

స్వల్ప లక్ష్యాన్ని తొందరగా పూర్తిచేసి నెట్ రన్‌రేట్‌ను పెంచుకోవాలనే ఉద్దేశంతో బరిలోకి దిగిన కేకేఆర్ తొలి ఓవర్ నుంచే దూకుడుగా ఆడింది. ఖలీల్ తొలి ఓవర్లో డీప్ మిడ్ వికెట్ మీదుగా భారీ సిక్సర్‌తో ఛేదన మొదలెట్టిన నరైన్.. క్రీజులో ఉన్నంతసేపు దూకుడుగా ఆడాడు. డికాక్ (23) మూడు సిక్సర్లు కొట్టి ఊపుమీదే కనిపించినా తక్కువ స్కోరుకే నిష్క్రమించాడు. కానీ రహానే అండతో నరైన్ రెచ్చిపోయాడు. ఖలీల్ 6వ ఓవర్లో 6, 4తో రెచ్చిపోయాడు. రహానే, రింకూ గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశారు.

1 చెపాక్‌లో వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోవడం చెన్నైకి ఇది తొలిసారి

ఐపీఎల్‌లో చెన్నై వరుసగా ఐదు మ్యాచ్‌లు ఓడిపోవడం ఇది మొదటిసారి

**సంక్షిప్త స్కోర్లు**

చెన్నై: 20 ఓవర్లలో 103/9 (దూబె 31 నాటౌట్, విజయ్ 29, నరైన్ 3/13, హర్షిత్ 2/16)

కోల్‌కతా: 10.1 ఓవర్లలో 107/2 (నరైన్ 44, డికాక్ 23, నూర్ 1/8, అన్షుల్ 1/19)

# అబ్బాయిలు.. అమ్మాయిలకు అలర్ట్..

## ఆ మందులు తీసుకుంటే పిల్లలు పుట్టడం కష్టమేనట..!

- బహుజన సమాజ్ పార్టీ (బిఎస్పి) అధినేత్రి మాయావతి మేనకోడలు తన భర్త నపుంసకుడు అని ఆరోపించారు. తన భర్త పెళ్లికి ముందు ఆస్టరాయిడ్ ఇంజెక్షన్లు తీసుకున్నాడని బాధితురాలు ఆరోపించింది. తన అత్తమామలకు ఈ విషయం ముందే తెలుసునని, కానీ ఎటువంటి సమాచారం ఇవ్వలేదని, దీనివల్ల తన భర్త నపుంసకుడయ్యాడని, వైవాహిక జీవితం పూర్తిగా నాశనమైందని బాధితురాలు తెలిపింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి మేనకోడలు దాఖలు చేసిన కేసులో.. కోర్టు ఆదేశాల మేరకు హాపూర్ మున్సిపల్ కౌన్సిల్ చైర్‌పర్సన్, ఆమె కుటుంబ సభ్యులలో ఆరుగురుపై గృహ హింస, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపుల ఆరోపణలపై గురువారం ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు గురువారం తెలిపారు. అయితే.. ఆమె ఫిర్యాదుతో స్టెరాయిడ్ల విషయం మరోసారి చర్చనీయాంశంగా మారింది.. యువత పెద్ద ఎత్తున స్టెరాయిడ్లు తీసుకుంటున్నారనే వాదనలు తెరపైకి వచ్చాయి.. అటువంటి పరిస్థితిలో, స్టెరాయిడ్లు తీసుకోవడం ఎంత ప్రమాదకరం, బిడ్డను కనడంలో ఏదైనా సమస్య ఏర్పడుతుందా..? వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు..?



ప్రజారోగ్య నిపుణుడు డాక్టర్ జుగల్ కిషోర్ వివరిస్తూ.. స్టెరాయిడ్లు మాయాజాలం లాంటి ఔషధాలు కావన్నారు.. కానీ మన శరీరంలో మంటను తగ్గించడంలో, హార్మోన్లను నియంత్రించడంలో లేదా కండరాలను త్వరగా నిర్మించడంలో సహాయపడే ఒక రకమైన రసాయనం. అని తెలిపారు. స్టెరాయిడ్లు రెండు రకాలు. ఒకటి అనాబాలిక్ స్టెరాయిడ్స్, వీటిని తరచుగా బాడీబిల్డింగ్, క్రీడల కోసం తీసుకుంటారు. రెండవది కార్టికోస్టెరాయిడ్స్, వీటిని వైద్యులు ఆస్తమా, ఆర్థరైటిస్ వంటి శోథ లేదా స్వయం ప్రతిరక్షక వ్యాధుల చికిత్సకు ఇస్తారు.

ఒక పురుషుడు నిరంతరం అనాబాలిక్ స్టెరాయిడ్లను ఉపయోగిస్తుంటే, అతని శరీరం దానంతట అదే టెస్టోస్టెరాన్ ఉత్పత్తిని ఆపివేస్తుందని డాక్టర్ కిషోర్ వివరించారు. టెస్టోస్టెరాన్ కూడా పురుష బలం, సంతానోత్పత్తికి చాలా ముఖ్యమైన హార్మోన్. దాని లోపం కారణంగా, శుక్రకణాల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. కొంతమంది పురుషులు తాత్కాలిక వంధ్యత్వంతో కూడా బాధపడవచ్చు.. అంటే, పిల్లలను కనే సామర్థ్యం తగ్గవచ్చు. అయితే, స్టెరాయిడ్లను సకాలంలో ఆపివేసి, వైద్యుడి సలహా తీసుకుంటే, ఈ ప్రభావం క్రమంగా తగ్గిపోతుంది.. అని తెలిపారు.

స్త్రీలలో, స్టెరాయిడ్లు తీసుకోవడం వల్ల మొదట ఋతుస్రావం (ఋతుచక్రం) సక్రమంగా ఉండదు. అండోత్సర్గము ప్రక్రియ అంటే అండం ఏర్పడటం ఆగిపోవచ్చు.. ఇది గర్భం దాల్చడంలో సమస్యలను కలిగిస్తుంది. దీనితో పాటు, హార్మోన్ల మార్పుల కారణంగా, ముఖంపై వెంట్రుకలు పెరగడం, స్వరం లోతుగా మారడం వంటి పురుష లక్షణాలు కూడా కనిపిస్తాయి. ముఖ్యంగా ఆమె తల్లి కావడానికి ప్రయత్నిస్తున్నప్పుడు.. ఈ విషయాలన్నీ ఏ స్త్రీనైనా మానసికంగా కలవరపెడతాయి..

స్టెరాయిడ్ల ప్రభావం శాశ్వతంగా ఉండదు.. వీటిని సకాలంలో ఆపివేసి, శరీరం కోలుకునే అవకాశం ఇస్తే, చాలా సందర్భాలలో సంతానోత్పత్తిని పునరుద్ధరించవచ్చు. కానీ స్టెరాయిడ్లను ఎక్కువ కాలం తప్పుగా ఉపయోగిస్తే, నష్టం శాశ్వతంగా ఉంటుంది. అందుకే అలాంటి రసాయనాలను వైద్యుడిని సంప్రదించకుండా ఎప్పుడూ వాడకూడదు.

అధిక స్టెరాయిడ్లు తీసుకోవడం వల్ల హార్మోన్ల అసమతుల్యత ఏర్పడుతుందని నిపుణులు అంటున్నారు. ఇది పురుషుల టెస్టోస్టెరాన్ హార్మోన్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. ఇది సంతానోత్పత్తిని ప్రభావితం చేస్తుంది. అలాంటి సందర్భాలలో, తక్కువ స్పెర్మ్ కౌంట్ వంటి సమస్యలు తలెత్తుతాయి. ఒక్కోసారి శాశ్వత వంధత్వానికి కూడా దారి తీయొచ్చు..



# ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

- రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, వర్గల్, ఏప్రిల్,11 :**

వర్గల్ తో పాటు ఆయా గ్రామాలలో ప్యాక్స్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, సీఈవో జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అవసరమైన ప్రతిచోట ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. గ్రేడ్ వన్ ధాన్యానికి రూ 2320, సాధారణ రకానికి రూ 2300 మద్దతు ధర దక్కనున్నట్లు తెలిపారు. అలాగే సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం క్వింటాలుకు రూ 500 బోనస్ ప్రకటించినట్లు గుర్తు చేశారు. కాగా తునికి ఖల్సా, అంబర్ పేట, వేలూరు, నాచారం, మజీద్ పల్లి, నెంటూరు, మైలారం, పాములపర్తి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఈ అవకాశాన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని వివరించారు.



# దివ్యాంగ కుటుంబకి ఆర్థిక సాయం అందజేత

- తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు
- మానవత్వం చాటుకున్న తోటి దివ్యాంగులు



**జయభేరి, గజ్వేల్, ఏప్రిల్ 11 :**

దివ్యాంగుడైన అరగొండ మల్లేశం మాతృమూర్తి ఇటీవలె అనారోగ్యంతో మరణించడం జరిగింది అని తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత. సిద్దిపేట జిల్లా దూల్మిట్ట మండలం వీరబైరాన్ పల్లి గ్రామానికి చెందిన దివ్యాంగుడు అరగొండ మల్లేశం మాతృమూర్తి ఇటీవలే అనారోగ్యంతో మరణించిందని విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జాయింట్ కమిటీ సభ్యులు వారి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందజేసినారు. ఈ సందర్భంగా టీడిజేఏసీ సభ్యులు మాట్లాడుతూ తోటి దివ్యాంగుడు మల్లేశం తల్లి మృతి చెందడంతో ఇంట్లో పెద్దదిక్కు కోల్పోవాల్సి వచ్చింది అని తెలిపారు. మల్లేశం కు తన తల్లి ఇంత వరకు అన్నీ తానే చూసుకునేదని తెలిపారు. వారి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దండు శంకర్, బొంగోని శ్రీశైలం గౌడ్, చిట్యాల సంపత్, గూడూరి దుర్గయ్య, పిల్లి అంజయ్య, గూడూరి బాబు, జింక యాదగిరి, పిడిచేటి నారాయణ, వీరేశం, చిట్యాల శ్రీకాంత్, కనకరాజు, రాజు, సరిత, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

- అందజేస్తున పాతూర్ బిఆర్స్ గ్రామ శాఖ సభ్యులు



**జయభేరి, మార్కుక్, ఏప్రిల్ 11 :**

సిద్ధిపేట జిల్లా మర్కుక్ మండలం పాతూర్ గ్రామనికి చెందిన నెంటూర్ కనకయ్య వయస్సు 42 స" ఈ రోజు ఉదయం అనారోగ్యం తో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పాతూర్ బి ఆర్ స్ గ్రామ శాఖ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 10,000 / రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. వాటిని అందించిన వారిలో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్,మాజీ ఉప్ప సర్పంచ్ గుర్రాల నర్సింలు,సీనియర్ నాయకులు గుర్రాల శ్రీను,భాస్కర్, చంద్రయ్య, కనకయ్య, కరుణాకర్, శివారెడ్డి నర్సింలు, శ్రీను, బలరాం,నవీన్, స్వామి,నవీన్ తదితరులు వున్నారు.

# నయీం కేసులో దూకుడు పెంచిన ఈడీ

**జయభేరి, హైదరాబాద్ధ**

పోలీసుల కాల్పుల్లో హతమయిన గ్యాంగ్ స్టర్ నయీం కేసులో ఈడీ దూకుడు పెంచింది. నయీంకు సంబంధించి 35 ఆస్తులు జప్తు చేసేందుకు ఈడీ చర్యలు తీసుకుంటోంది. 35 ఆస్తులను నయీం కుటుంబ సభ్యులు, సన్నిహితుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ చేసినట్లు ఈడీ గుర్తించింది. అక్రమంగా ఈ ఆస్తులను నయీం, తమ కుటుంబ సభ్యుల పేర్ల మీద రిజిస్టర్ చేసినట్లు ఈడీ నిర్ధారించింది. 2022 మార్చిలో నయీం ఆస్తుల పై ఈడీ మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. నాటి ఐటీ అధికారులు, సిట్ సమాచారంతో ఈసీఐఆర్ నమోదు చేసింది. దాంతో లో నయీం కుటుంబ సభ్యుల పేర్లను చేర్పించింది. భువనగిరిలోని క్రిస్టియన్ గోస్పెల్ మిషన్ సెక్రటరీ ప్రభాకర్ . నయీం పై ఫిర్యాదు చేసారు.



# కేన్స్ చిత్రోత్సవంలో 'హోమ్ బౌండ్'

ఇషాన్ ఖట్టర్, జాన్వీకపూర్ కీలక పాత్రల్లో నటించిన 'హోమ్ బౌండ్' చిత్రం ప్రతిష్టాత్మక కేన్స్ అంతర్జాతీయ చిత్రోత్సవంలో ప్రదర్శితం కానుంది. 'అన్ సర్టెన్ రిగార్డ్' కేటగిరిలో ఈ సినిమాను స్క్రీనింగ్ చేయబోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా కళాత్మక విలువలతో రూపొందించిన చిత్రాలను ఈ విభాగంలో ప్రదర్శిస్తారు. హైదరాబాద్‌కు చెందిన నీరజ్ ఘైవాన్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆయన తొలిచిత్రం 'మసాన్' (2015) సైతం కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో ప్రదర్శనకు ఎంపిక కావడం విశేషం. మే 13 నుంచి 24 వరకు ఫ్రాన్స్ వేదికగా జరగనున్న 78వ కేన్స్ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో 'హోమ్ బౌండ్' చిత్రాన్ని ప్రదర్శించనున్నారు. తన సినిమా కేన్స్‌కు ఎంపిక కావడం పట్ల జాన్వీకపూర్ ఇన్‌స్టా వేదికగా ఆనందం వ్యక్తం చేసింది. భారతీయ సినిమా ఖ్యాతిని ప్రపంచానికి తెలియజెప్పిన క్షణాలివని, ఇది తన బృందం మొత్తానికి దక్కిన గౌరవమని వ్యాఖ్యానించింది. భారతీయ కథల గొప్పదనాన్ని ప్రపంచం గుర్తిస్తున్నదని చిత్ర నిర్మాతల్లో ఒకరైన కరణ్‌జోహార్ అన్నారు.

# వందేళ్ల నిరీక్షణ ఫలం



ప్రపంచ సినిమాలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ పురస్కారాల్లో 'బెస్ట్ స్టంట్ డిజైన్'' పేరుతో కొత్త కేటగిరీని తీసుకొచ్చారు. ఈ విషయాన్ని ఆస్కార్ కమిటీ శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. అద్భుత పోరాటఘట్టాలతో ప్రేక్షకుల్ని మెస్మరైజ్ చేసిన చిత్రాలను ఈ విభాగం క్రింద ఎంపిక చేయనున్నారు. ఈ కేటగిరీ అనౌన్స్‌మెంట్ సందర్భంగా ఆస్కార్ కమిటీ.. 'మిషన్ ఇంపాజిబుల్' 'ఎవ్రీథింగ్ ఎవ్రీవేర్ ఆల్ ఎట్ వన్స్' చిత్రాలతో పాటు 'ఆర్ఆర్ఆర్' చిత్రాలతో కూడిన పోస్టర్‌ను సోషల్‌మీడియాలో పంచుకుంది. 2028లో ఆస్కార్ వందేళ్ల ఉత్సవాన్ని పురస్కరించుకొని 'బెస్ట్ స్టంట్ డిజైన్' కేటగిరీలో తొలి అవార్డును అందించనున్నారు. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు రాజమౌళి తన ఎక్స్ ఖాతాలో ఆస్కార్ కమిటీ నిర్ణయంపై ఆనందం వ్యక్తం చేశారు. 'వందేళ్ల నిరీక్షణ తర్వాత ఆస్కార్ కమిటీ 'స్టంట్ డిజైన్' విభాగంలో అవార్డును ప్రకటించడం ఆనందంగా ఉంది. ఇదొక చారిత్రాత్మక సందర్భం. ఈ కేటగిరీ కోసం కృషి చేసిన స్టంట్ కమ్యూనిటీకి, ఆస్కార్ కమిటీకి నా కృతజ్ఞతలు. అన్నింటికంటే ముఖ్యంగా 'ఆర్ఆర్ఆర్'కు సంబంధించిన యాక్షన్ విజువల్‌స్‌ను అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో జత చేయడం థ్రిల్లింగ్‌గా అనిపించింది' అని రాజమౌళి పేర్కొన్నారు.



# ఇన్నాళ్ళకు మళ్లీ ఊపేసింది..

సినిమా ఇండస్ట్రీలో చాలా మంది ముద్దుగుమ్మలు స్టార్ హీరోయిన్ రేంజ్ కు వెళ్ళడానికి చాలా ప్రయత్నిస్తూ ఉంటారు. కానీ కొంతమంది భామలకు అదృష్టం కలిసి రాదు. ఎన్ని సినిమాలు చేసినా అవి ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నారు. సోషల్ మీడియాలో మాత్రం క్రేజీ ఫోటోలు, వీడియోలతో ప్రేక్షకులను కవ్విస్తున్నారు. పై ఫోటోలో కనిపిస్తున్న బ్యూటీ కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ డిజాస్టర్స్ కానీ అమ్మడి ఫాలోయింగ్ చూస్తే మతిపోవాల్సిందే. ఈ బ్యూటీ చేసిన సినిమాలన్నీ ప్రేక్షకులను నిరాశపరిచాయి.. కానీ క్రేజ్ మాత్రం కేక. అప్పుడెప్పుడో ఒక్కసారిగా పాపులర్ అయ్యి యూత్ ను ఉక్కిరిబిక్కిరి చేసింది. ఇప్పుడు మరోసారి తన డాన్స్ తో మెప్పించింది. ఈ బ్యూటీ దెబ్బకు థియేటర్స్ ఈలలు గోలలతో మారుమ్రోగిపోతున్నాయి. ఇంతకూ ఆమె ఎవరో గుర్తుపట్టారా.? అప్పట్లో కన్ను కొట్టి ఓవర్ నైట్ లో యూత్ లో ఫాలోయింగ్ పెంచుకుంది ఈ క్రేజీ భామ. అప్పట్లో సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆమె కనిపించింది ఎవరో కాదు హాట్ బ్యూటీ ప్రియా ప్రకాష్ వారియర్. ఓరు ఆధార్ లవ్ అనే సినిమాతో పరిచయం అయ్యింది ఈ చిన్నది. ఈ సినిమా అంతగా ఆకట్టుకోలేదు. కానీ ప్రియా ప్రకాష్ కు మంచి క్రేజ్ వచ్చింది. ఈ అమ్మడు కన్ను కొట్టి క్రేజ్ సొంతం చేసుకుంది అప్పట్లో.. ఆతర్వాత మలయాళంలో వరుసగా సినిమాలు చేసింది. ఇక తెలుగులో నితిన్ హీరోగా నటించిన చెక్ అనే సినిమాతో అడుగు పెట్టింది. కానీ ఈ సినిమా డిజాస్టర్ అయ్యింది. కేరళకు చెందిన ఈ బ్యూటీ మలయాళ సినిమాలతో పాటు తెలుగు, హిందీ, కన్నడ సినిమాల్లోనూ నటిస్తోంది. ఇక రీసెంట్ గా అజిత్ హీరోగా నటించిన గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో నటించింది. ఈ సినిమాలో కీలక పాత్రలో ప్రియా ప్రకాష్ వారియర్ నటించింది. కాగా ఈ సినిమాలో ఓ స్పెషల్ సాంగ్ లో ప్రియా తన అందాలతో ఆకట్టుకుంది. గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమాలో ప్రియా ప్రకాష్ అందాలకు ప్రేక్షకులు ఫిదా అవుతున్నారు. సోషల్ మీడియాలో ఈ చిన్నదాని ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ తెగ వైరల్ చేస్తున్నారు. దాంతో ప్రియా ప్రకాష్ వారియర్ పేరు ఎక్స్ లో ట్రెండింగ్ లో ఉంది. ఇప్పుడు ఎక్కడ చూసిన ఆమె కనిపిస్తుంది.



# ఈ బ్యూటీని గుర్తుపట్టారా ?

నాగిని సీరియల్ తో మంచి ఫేమ్ సంపాదించుకున్న ముద్దుగుమ్మ మౌనిరాయ్. ఈ అమ్మడు గురించి ఎంత చెప్పినా తక్కువే. తన అందం, అభినయంతో బాలీవుడ్ లోనే కాకుండా టాలీవుడ్ లో కూడా మంచి ఫ్యాన్ బేస్ సొంతం చేసుకుంది. బుల్లితెర పై చాలా సీరియల్స్ లో నటించిన ఈ అమ్మడు నాగిని సీరియల్ తో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో వెండితెరపైకి అడుగు పెట్టింది. మొదట హీరో హిట్లర్ ఇర్ లవ్ అనే పంజాబీ సినిమాతో అభిమానులను పలకరించింది ఈ ముద్దుగుమ్మ. తర్వాత అక్షయ్ కుమార్ హీరోగా నటించిన గోల్డ్ మూవీతో బాలీవుడ్ లోకి నటిగా అడుగు పెట్టింది. తర్వాత బ్రహ్మాస్త్రం మూవీలో కీలక పాత్ర పోషించింది. అంతే కాకుండా పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్ లో కూడా ఆడిపాడింది ఈ చిన్నది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్ గా ఉండే ఈ బ్యూటీ తాజాగా వైట్ కలర్ డ్రెస్ లో తన అందాలతో అందరినీ మాయ చేసింది. గుర్తు పట్టని విధంగా ఫొటోలకు ఫోజులిచ్చింది. క్రోచెట్ టాప్ దానికి సరిపోయే ప్యాంట్ ధరించి అందంగా కనిపించింది. రాత్రివేళలో చందమామను చూస్తూ.. ఊహల్లోకి వెళ్లిపోయింది. అంతేకాకుండా రుచికరమైన థాలీతో తన డిన్నర్ ముగించింది. దీనికి సంబంధించిన పొటోలు ఈ బ్యూటీ షేర్ చేయడంతో ఇవి నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. దీంతో ఈ నటిని గుర్తు పట్టారా అంటున్నారు ఈ అమ్మడు అభిమానులు.



# అక్కకి ప్రియమైన తమ్ముడిని..

టాలీవుడ్ స్టార్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్ హీరోగా రూపొందుతున్న చిత్రం అర్జున్ సన్నాఫ్ వైజయంతి. ఇందులో విజయశాంతి కీలక పాత్ర పోషిస్తుంది. సరిలేరు నీకెవ్వరు చిత్రం తర్వాత విజయశాంతి నటిస్తున్న ఈ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ చిత్రం ఏప్రిల్ 18న మూవీ ప్రేక్షకుల ముందుకు రానుండగా.. చిత్ర బృందం మూవీ ప్రమోషన్లలో బిజీగా ఉంది. ఇందులో భాగంగా 'ముచ్చటగా బంధాలే' అంటూ సాగే లిరికల్ వీడియోను చిత్ర బృందం రిలీజ్ చేసింది. అయితే ఇందుకు సంబంధించిన ఈవెంట్‌లో పాల్గొన్న విజయశాంతి చిత్ర బృందాన్ని పరిచయం చేశారు. ఇక ఈ సినిమాలో సీనియర్ నటుడు బబ్లూ పృథ్వీరాజ్ కీలక పాత్ర పోషించారు. పెళ్లి సినిమాతో మంచి పాపులారిటీ తెచ్చుకున్న పృథ్వీరాజ్ ఆ తర్వాత పలు సినిమాలలో హీరోగా కూడా చేశాడు. అయితే ఎందుకో కొంత గ్యాప్ ఇచ్చిన పృథ్వీ ఇటీవల క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా పలు సినిమాలు చేస్తున్నాడు. ఈ మధ్య కాలంలో విడుదలైన చాలా సినిమాలలో పృథ్వీ కీలక పాత్రలలో కనిపించి మెప్పించాడు. ఇప్పుడు అర్జున్ సన్నాఫ్ వైజయంతిలో కూడా పృథ్వీ ఓ కీలక పాత్ర పోషిస్తున్నట్టుగా తెలుస్తుంది. అయింది. అయితే చిత్ర బృందానికి సంబంధించి అందరిని ఒక్కొక్కరిగా పిలిచి పరిచయం చేస్తుండగా, బబ్లూ పృథ్వీరాజ్‌ను కూడా పిలిచి విజయశాంతి మాట్లాడారు.

ఆ సమయంలో పృథ్వీ విజయశాంతి కాళ్లకు నమస్కరించారు. 'మీరు నా చిన్న తమ్ముడు' అని విజయశాంతి అనగా.. 'నేను ఈ అక్కకు ప్రియమైన తమ్ముడిని' అంటూ పృథ్వీ చెప్పారు. . దీంతో ఆడియన్స్ ఈలలు, కేకలతో హోరెత్తించారు. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 1999లో శరత్ కుమార్, విజయశాంతి కీలక పాత్రల్లో రూపొందిన 'రాజస్థాన్' సినిమాలో పృథ్వీ నటించారు. ఆ తర్వాత 'వైజయంతి' సినిమాలో విజయశాంతి సోదరునిగా నటించారు. ఇక అర్జున్ సన్నాఫ్ వైజయంతి సినిమా విషయానికి వస్తే.. ఈ సినిమా నుంచి మాస్ సాంగ్ 'నాయాల్ది' రిలీజ్ కాగా ఆకట్టుకుంటోంది. ఇప్పుడు తాజాగా తల్లీకొడుకుల అనుబంధాన్ని తెలిపే 'ముచ్చటగా బంధాలే' సాంగ్ సైతం ఆకట్టుకుంటోంది. మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్ శనివారం జరగనుంది. ఈ ఈవెంట్‌కి ఎన్టీఆర్ చీఫ్ గెస్ట్‌గా హాజరు కానున్నారు.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com